# ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., No.H.948

**ప్రధాన కార్యాలయము: మ్యూజియం రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ-2.**
**ఫోన్స్: 0866-2433379, 2436365**

## మహాజన సభ మీటింగు అజెండా అంశములపై వివరణ

**(సభ్యుల సమాచారము కొరకు)**

ది. 09-03-2025 ఆదివారం ఉదయం గం. 10-30 ని.లకు **అమ్మ కళ్యాణ మండపము,** మొగల్‌రాజపురం, విజయవాడలో జరుగు మహాజనసభ సమావేశము నందు చర్చనీయాంశములపై వివరణ :

**1) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను, వాపసు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట**

**వివరణ:** గత మహాజనసభ సమావేశము అనంతరము ది. 31-05-2024 నుండి 15-01-2025 వరకు సభ్యత్వ వాటాల కొరకు ధరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల ధరఖాస్తులను పాలకవర్గము వారు పరిశీలించి 937 మంది అభ్యర్థులకు సభ్యత్వము మంజూరు చేసి వారి నుండి రు. 92.86 లక్షలను వాటా మూల ధనముగా వసూలుచేసి యున్నారు. అదే కాలములో 574 మంది సభ్యుల విజ్ఞప్తి మేరకు వారి వాటా మూలధనము రు. 80.56 లక్షలను వాపసు చేసి యున్నారు.

బ్యాంకు నందు 31-05-2024 నాటికి 20226 మంది సభ్యుల యొక్క నిల్వ యున్న వాటా మూలధనము రు.1665.96 లక్షలు కాగా, ది.15-01-2025 నాటికి 20669 మంది సభ్యుల యొక్క వాటా మూలధనము రు.1677.38 లక్షలుగా ఉన్నది. ది.31-05-2024 నుండి ది.15-01-2025 వరకు సభ్యుల సంఖ్యలో పెరుగుదల 443 మరియు నిల్వయున్న వాటా మూల ధనము రు. 11.42 లక్షలు హెచ్చుగా ఉండి, వాటా మూలధనము పెరుగుదల 0.69% గా నమోదైనది.

**2) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన ఋణములను ఆమోదించుట**

**వివరణ:** గత మహాజనసభ సమావేశము అనంతరము ది.31-05-2024 నుండి 15-01-2025 వరకు ఋణములు కొరకు ధరఖాస్తు చేసుకొన్న సభ్యుల ధరఖాస్తులను పాలకవర్గము వారు పరిశీలించి 582 మంది సభ్యులకు రు. 5298.35 లక్షలు స్థిరాస్తి తనఖాపై ఋణములు మంజూరు చేసియున్నారు మరియు 5,205 మందికి బంగారు ఆభరణముల తనఖాపై రు.9,432.60 లక్షలు ఋణములు మంజూరు చేసియున్నారు.

బ్యాంకు నందు 31-05-2024 నాటికి 11059 మంది ఋణఖాతాదారుల యొక్క నిల్వయున్న ఋణములు రు. 48,440.61 లక్షలు కాగా, ది.15-01-2025 నాటికి 11649 మంది ఋణఖాతాదారుల యొక్క నిల్వయున్న ఋణములు రు. 50,607.80 లక్షలుగా ఉన్నవి. అనగా ది. 31-05-2024 నుండి ది.15-01-2025 మధ్య కాలములో రుణఖాతాదారుల పెరుగుదల 590 మరియు నిల్వయున్న ఋణములు రు. 2,167.19 లక్షలు హెచ్చుగా ఉండి ఋణములు పెరుగుదల శాతము 4.47% గా నమోదైనది.

**3) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.**

**వివరణ:** ది.30-01-2025 నాటికి సభ్యుల వద్ద నిల్వ ఉన్న ఋణములు రు. 50,643.35 లక్షలుగా ఉన్నది. అందులో రు.1,835.84 లక్షలు వాయిదా మీరి ఉన్నవి. వాయిదా మీరిన అప్పులు నిల్వ యున్న అప్పులలో 3.63% గా ఉన్నది. రుణాల వసూళ్ల సంతృప్తికరంగా ఉన్నది.

ది.30-01-2025 నాటికి స్థూల నిరర్థక ఆస్తుల శాతము 15.81 గా ఉన్నది. ది.31-03-2025 నాటికి నిరర్థక ఆస్తుల శాతము కనిష్ఠ స్థాయికి తగ్గించుటకు సిబ్బంది కృషి చేయుచున్నారు.

**4) 2025-26 ఆర్థిక సం.నకు బ్యాంకు Concurrent Audit, System Audit మరియు ట్యాక్స్ ఆడిట్ చేయుటకు ఆడిటర్లను నియమించుట మరియు వారికి చెల్లించవలసిన ఫీజులను నిర్ణయించుట.**

**వివరణ:** పాలకవర్గము వారు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు కాంకరెంట్ (ఏకకాలిక) ఆడిటర్లుగా M/s. సూర్యనారాయణ మూర్తి & కో., చార్టర్డ్ అకౌంటెంట్స్, విజయవాడ వారిని రు.8,25,000/- ఫీజుతో నియమించుటకు ప్రతిపాదించి యున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశిక సూచనలను అనుసరించి కాంకరెంట్ (ఏకకాలిక) ఆడిటర్ల నియామకము తప్పనిసరి అయినందున వారి నియామకమును ఆమోదించవలసి యున్నది.

పాలకవర్గము వారు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ఇన్ఫర్మేషన్ సిస్టం ఆడిటర్లుగా **M/s.** గంగాధర్ & అసోసియేట్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్, విజయవాడ వారిని రు.3,25,000/- ఫీజుతో నియమించుటకు ప్రతిపాదించి యున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశిక సూచనలను అనుసరించి ఇన్ఫర్మేషన్ సిస్టం ఆడిటర్ల నియామకము తప్పనిసరి అయినందున వారి నియామకమును ఆమోదించవలసి యున్నది.

పాలకవర్గము వారు. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు టాక్స్ ఆడిటర్లుగా **M/s.** ఎమ్.ఎన్.రావు & అసోసియేట్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్, విజయవాడ వారిని రు.4,00,000/- ఫీజుతో నియమించుటకు ప్రతిపాదించి యున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశక సూచనలను అనుసరించి టాక్స్ ఆడిటర్ల నియామకము తప్పనిసరి అయినందున వారి నియామకమును ఆమోదించవలసి యున్నది.

పాలకవర్గము వారు. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు బ్యాంకు నందు అంతర్గత తనిఖీ విభాగం సిబ్బందిని నియమించుట మరియు వారికి చెల్లించవలసిన వేతనములు చెల్లించుట. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశక సూచనలను అనుసరించి బ్యాంకు నందు బలమైన అంతర్గత తనిఖీ విభాగం ఏర్పాటు చేయవలసియున్నందున, బ్యాంకింగ్ పరిజ్ఞానం గల వ్యక్తులను ఇంటర్నల్ ఆడిటరులుగా నియమించుటకు మరియు వారికి చెల్లించవలసిన వేతనము లేక పారితోషకము నిర్ణయించుటకు పాలకవర్గమునకు తగు సూచనలు మరియు అధీకృతము కల్పించవలసియున్నది.

5) గాజువాక నందు బ్యాంకు నూతన శాఖ ఏర్పాటు చేయుటకు అవసరమైన ఫర్నిచర్, స్ట్రాంగ్ రూమ్ మరియు అవసరమైన ఇతర బ్యాంకింగ్ సామాగ్రి అనగా కౌంటింగ్ మెషిన్లు, కంప్యూటర్లు కొనుగోలు చేయుటకు మరియు ప్రారంభోత్సవము జరిపిన ఖర్చులు రాటిఫై చేయుటపై తగు నిర్ణయము గావించుట.

**వివరణ:** బ్యాంకు గాజువాక నందు నూతన శాఖ ప్రారంభమునకు అవసరమైన నిర్వహణ సామాగ్రిని కొనుగోలు చేయుటకు వ్యచ్చించిన మరియు స్థానిక ప్రజాప్రతినిధులను మరియు అధికారులను మరియు ప్రజానీకము సమక్షములో నిర్వహించిన ప్రారంభోత్సవమునకు వ్యచ్చించిన రూ. 51,43,803.89లను తప్పనిసరి ఖర్చుగా మరియు సహేతుకమైన ఖర్చుగా నిర్ధారిస్తూ రాటిఫై చేయవలసిఉన్నది.

6) బ్యాంకు నూతన శాఖ ఏర్పాటు దరిమిలా వ్యాపార కార్యకలాపములు నిర్వహించుటకు అవసరమైన సిబ్బంది సంఖ్యాబలము (**Cadre-Strength**) పై తగు నిర్ణయము గావించుట

**వివరణ:** బ్యాంకు గాజువాక నందు నూతన శాఖ ప్రారంభమునకు అవసరమైన సిబ్బందిగా ఇక్కడ వివిధ శాఖలలో పనిచేయుచున్న సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించడమైనది. అదే విదముగా బ్యాంకు నందు గల కొంతకాలముగా వివిధ స్థాయిలలోని సిబ్బంది పదవీవిరమణ చేయుట జరిగినది. కావున ఇక్కడ శాఖలలో తీవ్రమైన సిబ్బంది కొరత ఏర్పడింది. కావున క్రింది పేర్కొనబడిన విధముగా నూతన శాఖకు అవసరమైన కనీస సిబ్బంది సంఖ్యా బలము (**Cadre-Strength**) అదనముగా -ఏడు- పెంపొందించుటకు ఆమోదము మంజూరు చేయవలసియున్నది.

| ఉద్యోగ హోదా | ప్రతిపాదించబడిన సంఖ్య |
|---|---|
| మేనేజర్ | 01 |
| అకౌంటెంట్ (అసిస్టెంట్ / ఇంఛార్జి మేనేజర్) | 01 |
| సీనియర్ అసిస్టెంట్ (పాసింగ్ ఆఫీసర్, రికవరీ ఆఫీసర్) | 02 |
| జూనియర్ అసిస్టెంట్ (క్యాషియర్, రికవరీ క్లర్క్) | 02 |
| సబ్-స్టాఫ్ | 01 |
| నూతనముగా ప్రతిపాదించబడిన అదనపు సిబ్బంది సంఖ్యాబలము | 07 |

**M.B. పద్మిని**

**సి.ఇ.ఓ.**

**సభ్యుల సమాచారము కొరకు బ్యాంకు వెబ్ సైట్ నందు ఉంచడమైనది**

**నకలు: బ్యాంకు హెడ్ ఆఫీస్ మరియు బ్రాంచిల నోటీసు బోర్డుల యందు ఉంచడమైనది**